కథ

''కుము[illegible] సాయంత్రం వన్ అవర్ పర్మిషన్ తీసు[illegible]కుని బేగంబజార్ [illegible]ళ్దామా...?'' కుముద టేబుల్ దగ్గరకెళ్లి అడిగింది సుమన.

ఏదో ఫైల్‌ని దీక్షగా చూస్తు[illegible] కుముద ఆమె రాకని గమనించలేదు.

''అంత సీరియస్‌గా చూస్తున్నావు ఏం[illegible]ల్ తల్లీ అదీ?'' తనూ ఫైల్లోకి తొంగిచూస్తూ [illegible]డిగింది సుమన. ఫైల్లోకి చూస్తూనే నోరు [illegible]రిచింది. క్షణంసేపు కుముద వైపూ, ఫైల్ [illegible]వా మార్చిమార్చి చూసింది.

ఈ లోకంలో లేనట్టుగా వున్న కు[illegible]ద భుజంమీద చెయ్యివేసి, ''కుముదా'' అని [illegible]లిచింది. ఆమె ఉలిక్కిపడి తలెత్తింది.

''ఏ లోకంలో వున్నావు తల్లీ...పిలిచినా పలక్కుండా..'' అంది సుమన నవ్వుతూ.

''ఇది అర్జంటుగా చూడాలి. అందుకని...''

''ఏదీ ఇలాగా...?'' తలకిందులుగా వున్న ఫైల్ వైపు చూపిస్తూ అడిగింది సుమన.

''అదీ...అదీ...నేను చూసుకోలేదు...'' కుముద తడబడింది.

సుమన పరీక్షగా ఆమె ముఖ[illegible]కి చూసింది. ఎప్పుడూ ఉత్సాహంగా కళకళ[illegible]డుతూంటుంటే కుముద ముఖం...వడిలి[illegible]యి కాంతి హీనంగా ఉంది.

''అలా ఉన్నావేమిటి కుముదా? ఎనీ ప్రాబ్లమ్?'' సుమన అదుర్దాగా అడిగింది

''అబ్బే...ఏంలేదు. కాస్త తలన[illegible]ప్పగా వుందంతే...'' తలరుద్దుకుంటూ చెప్పిం[illegible]

''ఎప్పుడూ ఏ నొప్పులూ రాని మా [illegible]ముదకు ఈ వేళ తలనొప్పి రావడమేవిటి చె[illegible]...'' హాస్య ధోరణిలో అంది సుమన.

కుముద మాట్లాడకుండా తలొంచుక[illegible]ంది.

''సరే...పర్మిషన్ తీసుకుని ఇంట[illegible]ళ్ళు. బేగంబజార్‌కి రేపు వెళ్దాంలే...''తన సీట్[illegible]కి వెళ్లిపోతూ అంది సుమన.

★★★

''పదిరోజులుగా చూస్తున్నాను. ఎందుకంత డల్‌గా ఉంటున్నావు?'' లంచ్ బాక్స్ ముందు పెట్టుకుని, తినకుండా ఎటో చూస్తూ కూర్చున్న కుముదవైపు చూస్తూ అడిగింది సుమన.

''లేదే...బాగానే ఉన్నానే...'' నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది కుముద.

ప్రయత్నించినా నవ్వలేకపోయిన ఆమెను కన్నార్పకుండా అలాగే చూసింది. ఎప్పుడూ నవ్వుతూ. నవ్విస్తూ ఉత్సాహానికి మారుపేరులా ఉండే కుముద ఇలా డల్‌గా ఎదో పోగొట్టుకున్నట్టు దిగులుగా ఉండడం, సుమనకు వింతగా ఉంది. తనకి తెలిసి ఆమెకి ఎలాంటి సమస్యలూ లేవు. మంచి భర్త, చక్కగా చదువుకునే పిల్లలు, లోటులేని సంసారం, ఆడబిడ్డలు, అత్తామామలు కూడా మంచివాళ్లే. ఇంక సమస్య ఏవిటి? ఎందుకీ మధ్య అలా...ఏదోలా ఉంటూంది?

''ఏవిటి కుముదా...అలా దిగులుగా వుంటున్నావు ఎందుకు?'' ఆమెనలా చూడ్డం సుమనకి చాలా బాధగా ఉంది. కారణం తెలుసుకోవాలని ఆరాటపడుతుంది.

''అదేం లేదు సుమా...నాకెందుకూ దిగులు...?'' టిఫిన్ బాక్స్ మూసేస్తూ చెప్పింది కుముద.

''అదేవిటో తినకుండానే మూసేస్తున్నావు?'' సుమన కంగారుగా అంది.

''తినాలని లేదు...'' లేచి వెళ్లిపోతూ అందామె.

వెళ్లిపోతున్న కుముదవైపే చూస్తూ ఆలోచనలో పడింది సుమన. ఏదో ఉంది. సమ్‌థింగ్ రాంగ్ విత్ హర్...ఏదో జరిగింది. లేకపోతే కుముద ఏవిటి? అలా వుండటమేమిటి? ఏమై ఉంటుంది? గలగల నవ్వుతూ వుండే కుముద అలా దిగులుగా ఉండటం...'' తినాలనిపించక తనూ టిఫిన్‌బాక్స్ మూసేసింది సుమన!

★★★

''సుమా...ఫోన్ ఫర్ యూ...'' కార్డ్‌లెస్ తీసుకుని కిచెన్‌కి వచ్చిన భర్తవైపు నవ్వుతూ చూసి ''థాంక్స్'' అంది. కార్డ్‌లెస్ అందుకుని ''హలో'' అంటూనే అవతలి గొంతు విని ఒక్కసారిగా అలెర్ట్ అయింది.

''చెప్పండి...'' చేస్తున్న పని ఆపేసి అక్కడే ఛైర్ లాక్కుని కూర్చుంది.

''మీరు, కుముద మంచి ఫ్రెండ్స్. అంతకుమించి ఆప్తులు, ఆత్మీయులు కనుక ఈ విషయం మీతో మాట్లాడుతున్నాను...'' అవతలినుండీ కుముద భర్త గొంతు దిగులుగా వినిపించింది.

''వాటీజ్ ద మాటర్...త్వరగా చెప్పండి'' సుమన టెన్షన్‌గా అడిగింది.

''పది పదిహేను రోజులుగా కుముద అదోలా ఉంటోంది. సరిగా తినదు. సరిగా నిద్ర పోదు. ఎక్కడో ఆలోచిస్తూ పరధ్యానంగా వుంటోంది. ఏవిటంటే ఏవీ లేదంటోంది''

''అవును! గమనించాను. నేనూ పదిరోజులు నుండీ అడుగుతూనే ఉన్నాను. ఏదీ లేదంటుంటే తప్ప తన బాధేమిటో చెప్పడంలేదు...''

''ఏవీ లేకపోతే అలా దిగులుగా ఎందుకుంటుంది?''

''నిజమే. సమ్‌థింగ్ రాంగ్ విత్‌హర్... అదేవిటో...కాస్త మీరు కనుక్కోవాలి. మీకు తప్పకుండా చెబుతుందని నా నమ్మకం. మా పెళ్లయిన ఇన్నేళ్ళలోనూ...నేను కుముదనిలా ఎప్పుడూ చూళ్లేదు..''

''మీరే కాదు. నేనూ చూళ్ళేదు. పెళ్ళికి ముందునుంచీ మేమిద్దరం ఓకే ఆఫీసులో పనిచేస్తున్నాం. ఇన్నేళ్లుగా ఎంత ఆత్మీయంగా కలిసిమెలిసి వున్నామో...మామధ్య ఎలాంటి రహస్యాలూ ఉండవు. అలాంటిది...''

''అందుకే మీకు చెబుతున్నాను. మీరు ఎలాగోలా కుముద నుండీ అసలు విషయం తెలుసుకోండి...ప్లీజ్...తననలా చూళ్ళేకపోతున్నాను''

వాచ్చరిక

జ్యోతిషశాస్త్రాన్ని పవిత్రంగా [illegible]నించి, వ్యాపారదృష్టితో చూడని సరైన జ్యోతిష్కుడి దగ్గరకెళ్లాలి ఎవ[illegible]నా సరే! అలాంటి నిజమైన జ్యోతిష్కులు ఎక్కడో అరుదుగా ఉంటారు. ఈ రోజుల్లో ఇది కూడా ఓ పెద్ద బిజినెస్ అయిపోయింది. మనుషుల [illegible]హీనతలతో చేసే వ్యాపారం ఇది. ఒక్కో ఆస్ట్రాలజర్, ఒక్కో రేటు పె[illegible]కుని రెండు చేతులా సంపాదిస్తున్నాడు.



''ఇదర్ రోఖో...'' ఇంటిముందు ఆటో దిగుతూ, కుముద వైపు చూసి ''దిగు'' అంది.

''ఎందుకు?''

''ఏందుకే విటీ?

కాస్సేపు మా ఇంట్లో కూర్చుంటే నీకో విషయం చెబుతాను''

''ఇప్పుడు కాదులే సుమా...మరోసారి వస్తాను'' కుముద నిరాసక్తంగా అంది.

''ముందు ఆటోదిగు నువ్వు..''బలవంతంగా ఆమె చెయ్యి పట్టిలాగింది.

బెడ్‌రూమ్‌లోకి వస్తూనే తలుపులు దగ్గరగా వేసి, కుముదని కూర్చోబెట్టి, తనూ ఆమె పక్కనే కూర్చుంది.

''ఇప్పుడు చెప్పు తల్లీ. ఏవిటో నీ బాధ?'' ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అడిగింది సుమన.

''నాకేం బాధ?''

''ఏం లేకపోతే ఎందుకలా వుండడం?'' సుమన నిలదీసింది.

''ఎలా ఉన్నాను...బాగానే ఉన్నాను కదా...''

''కుముదా! నేను నీకేమీ కానా? ఎందుకు నీలో నువ్వే బాధపడతావు? అసలు సమస్యే విటో చెప్పు. పరిష్కారం చెప్పగలిగితే చెబుతాను...'' అనునయంగా అంది సుమన.

కుముద ఏదో చెప్పాలని నోరు తెరిచింది. అతని వ మా లో వేదన స్ ంగా వినిపించింది.

''మీరు బాధప ండి. రేపే నేను కుముదతో ాట్లా డతాను. ప్లీజ్ డోంట్ వర్రీ. కుముద మళ్లీ ఎప్ లానే నవ్వుతూ ఉంటుంది. మీర ిశ్చిం తగా వుండండి.'' సుమ ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి ఆలోచనలో ంది.

మర్నాడు సాయంత్రం ందవు తూనే కుముద సీటు దగ్గరకెళ్లింది సుమ.

''పద వెళ్దాం..'' టేబుల్ మీద ఉన్న ముద బ్యాగ్ అందుకుంటూ అంది. ఆమె మ ంగా లేచింది.

గేటు దగ్గర ఆటో ఎక్కుతూ ''ఏంటి ్లీ ఈ మౌనవ్రతం...'' అడిగింది సుమన. ముద జవాబివ్వలేదు. మౌనంగా ఆటో ఎక్కి కూర్చుంది. మధ్యలో రెండు మూడు సార్లు సుమన పలకరించినా, ఆమె పెద్దగా వ ట్లాడ లేదు.

కుముద ఒక్కసారిగా బావురుమంది.

''ఛ...వూరుకో కుముదా! ఏవిటిది చిన్న పిల్లలా,,,'' సుమన ఆమె కళ్ళనీళ్ళు తుడిచి తన ఒళ్ళోకి తీసుకుంది.

''ఇప్పుడు చెప్పు.ఏం జరిగింది?''

''చెప్పాక నవ్వవు కదా...'' అనుమానంగా అడిగింది కుముద.

ఆమె అడిగిన తీరుకు నవ్వొచ్చింది సుమనకి.

''నవ్వనులే చెప్పు...'' నవ్వాపుకుంటూ అంది.

''మొన్న మా రెండో ఆడబిడ్డ వాళ్ళు వచ్చినప్పుడు ఒక ఆస్ట్రాలజర్ దగ్గరకెళ్ళాం...మా ఆడబిడ్డతో పాటు నేనూ నా జాతకం చూపించుకున్నాను...'' తలవంచుకుని మెల్లగా చెప్పింది కుముద.

''ఈ పిచ్చి ఎప్పుడు పట్టిందే నీకు?''

''పిచ్చా?'' తలెత్తి సుమన మొహంలోకి చూసింది కుముద.

''పిచ్చి కాకపోతే ఏవిటి? నీకేం సమస్యలున్నాయని ఆస్ట్రాలజర్ దగ్గరకెళ్లి జాతకం చెప్పించుకోడానికి?''

''సరదాకి చెప్పించుకున్నాను..''

''ఇంతకీ ఏం చెప్పాడేమిటి?''

'మేమిద్దరం త్వరలో విడిపోతామని చెప్పాడు'' మళ్లీ బావురుమంది కుముద.

శారద

''వ్వాట్? మీరిద్దరూ విడిపో ారా... ఎలా?'' సుమన విస్తుపోయింది. '' వోర్స్ ద్వారా కాదట. కానీ ఖచ్చితంగా మర్ ఆరునె లలు–సంవత్సరం లోపు విడిపోతామని చె ప్పాడు. డైవోర్స్ కాకపోతే ఇంకెలా విడిపోతాం? ా ఇద్ద రిలో ఎవరో ఒకరం త్వరలో...'' ఏ ేలింది పూర్తి చేయలేక చేతుల్లో మొహం దాచుక ుంది.

''చంపావు...పో..ఇదా నీ బాధ...'' ుమన నవ్వేసింది.

కుముద ఉక్రోషంగా చూసింది. నీకిది నవ్వులాటగా వుందా? నీకే ఎవరైనా అల చెబితే నువ్వు మాత్రం బాధపడవా..?''

ఓ.కె...కూల్ డౌన్...ఇంతకీ నీకు ాతకం చెప్పిన మహానుభావుడు ఎవరు తల్లీ?'' ారియ స్‌గా అడిగిందామె.

''ఏమో...నాకూ తెలీదు. చాలా ుంచి జ్యోతిష్యుడు. బాగా చెబుతాడని మా డబిడ్డ చెప్పింది...'' ఇంకా వెక్కుతూనే అంది క ుముద.

''నువ్వా జ్యోతిష్కుడి మాటలు న ుమ్మతు న్నావా?''

''నమ్మకం అని కాకపోయినా...అల చెబితే ఎవరికైనా భయం వేయదా ఏంటి...'' ముద నసిగింది.

''ఆఫ్‌కోర్స్, యూ ఆర్ కరెక్ట్! పడ ోజుల నుండీ ఈ విషయం నీలోనే పెట్టుకుని ఉ ఫపడ కపోతే నాకు చెప్పకూడదా? నేను నీ ఆప్ ాలిని కానా? నీకు నేను లేనా?'' నిష్ఠూరంగ అంది సుమన.

''ఏం చెప్పాలి...ఎలా చెప్పాలి? నా కె ుకో చాలా భయంగా వుంది సుమనా...'' ి ముద అందమైన కళ్ళల్లో భయం రెపరెపలాడిం

''నువ్వలాంటి భయాలేవీ పెట్టుకోక నాకు తెలిసిన ఆస్ట్రాలజర్ ఒకాయన ఉన్నా . నీ డేటాఫ్ బర్త్ వివరాలన్నీ నాకివ్వు. ఆ ానకి చూపించి...నిజంగా నీ జాతకంలో అల ాటిది వుందో లేదో కనుక్కుందాం...''

''ఒకవేళ నిజంగా అలాంటిది ఉంటే .?'' కుముద భయంగా చూసింది.

''డెస్టినీ ని కూడా మనం మన శక్తిమేరా మార్చుకోవచ్చు కుముదా! స్వచ్ఛమైన మనసు ద్వారా, పవిత్రమైన భావాల ద్వారా, భక్తిద్వారా, తీవ్రప్రయత్నాల ద్వారా, మన తలరాతల్ని మార్చుకోవచ్చు తెలుసా? రెమిడీస్ అంటే ఇలాం టివే...''

''రెమిడీస్ అంటే గుర్తొచ్చింది. ఆ ఆస్ట్రాలజ ర్‌ని మేం విడిపోకుండా వుండడానికి రెమిడీస్ ఏమైనా ఉంటే చెప్పమన్నాను. ఏమీలేవని ఖచ్చి తంగా చెప్పాడు...'' బాధగా చెప్పింది కుముద.

''నాకెందుకో మీ ఆస్ట్రాలజర్ మీద నమ్మకం కుదరడంలేదు. ఎనీవే నువ్వేం భయపడకు, నేను త్వరలోనే నీకు శుభవార్త చెబుతాను. సరేనా?''

''నిజంగా అలా జరగదంటావా?'' బేలగా అడిగింది కుముద.

''ఏవీ జరగదు. నేను చెబుతున్నాను కదా. ఇకలే. మన పిల్ల సైన్యం ట్యూషన్ల నుండీ వచ్చే వేళయింది. వంటకాకపోతే గోల పెట్టేస్తారు. వెంటనే ఇంటికెళ్లి బుద్ధిగా వంట చేసుకో...'' ఆప్యాయంగా కుముద చెయ్యందుకుంటూ అంది.

''ఓ.కె నీకు నా డీటైల్స్ అన్నీ ఇస్తాను. నువ్వు వీలైనంత త్వరగా కనుక్కుని చెప్పాలి..'' తేలిక పడ్డ మనసుతో లేచింది కుముద.

''అలాగే...ఇక నీ మౌనవ్రతం చాలించి... హాయిగా ఉండు'' కుముదని సాగనంపుతూ చెప్పింది సుమన.

★★★

వారం రోజులు భారంగా గడిచాయి. కుము దకి ఎంతకాదనుకున్నా టెన్షన్ గానే ఉంది. సుమన ఎలాంటి వార్త మోసుకొస్తుందా అనే దిగులు ఆమెకి నిద్రపట్టకుండా చేసాయి.

''నీకో గుడ్‌న్యూస్ చెబుతాను. నాకేమి స్తావు?'' లంచ్ అవర్‌లో కుముద దగ్గరకెళ్ళి అడి గింది సుమన ఆనందంగా.

''గుడ్‌న్యూసా? ఏవిటది...త్వరగా చెప్పుచం పక...'' కుముద ఆత్రంగా అడిగింది.

''నువ్వు దిగాలు మొహంతో పదిరోజుల పాటు మమ్మల్ని చంపలా?''

''సుమా..ప్లీజ్..గుడ్‌న్యూస్ ఏవిటి? త్వరగా చెప్పవా?'' అడిగింది బ్రతిమిలాడుతూ!

''ఆగు అంత తొందరేం? ముందు హాఫ్ డే లీవ్ తీసేసుకుని, మంచి హోటల్‌కెళ్లి, నాకిష్టమైన 'బాసుంది' ఆర్డరిస్తే, తింటూ ఆ తియ్యటి వార్త చెబుతా...'' సుమన ఊరిస్తూ అంది.

''అంతే కదా...నడు వెళ్దాం'' హుషారుగా బ్యాగ్ తీసుకుని లేచింది కుముద.

''ఇప్పుడు చెప్పు. ఆ గుడ్‌న్యూస్...'' ఎ.సి హోటల్‌లో కూర్చుని చల్లనినీళ్ళు తాగుతూ అడి గింది కుముద.

''నీ భయం, దిగులు, అర్థం లేనివని తేలిపో యింది...''

''అంటే...?''

''మీరిద్దరూ విడిపోయే ప్రశ్నేలేదని, హాయిగా కలిసే వుంటారని మా ఆస్ట్రాలజర్ చెప్పాడు.''

''నిజం..!'' ఆనందంగా అరిచింది కుముద.

''అక్షరాలా నిజం. నీది, మీ వారిది ఇద్దరి జాతకాలూ క్షుణ్ణంగా పరిశీలించి మరీ చెప్పాడా యన. ఎవరండీ ఆ పుణ్యాత్ముడు. అలా చెప్పి మీ ఫ్రెండ్‌ని భయపెట్టింది అని బండబూతులు కూడా తిట్టాడు..''

''మరి నాకెందుకూ ఆ ఆస్ట్రాలజర్ అలా చెప్పినట్టు?''

''చూసీ చూడకుండా చెప్పి ఉంటాడు. ఒక ఫలితాన్ని చెప్పేముందు దానికి సంబంధించిన భావం, భావాధిపతి, భావకారకుడు వారి బలా బలాలను క్షుణ్ణంగా పరిశీలించాకే చెప్పాలి. సరిగా చూడకుండా చెబితే..ఇదిగో నీలాంటి వాళ్ళు నమ్మేసి, వాళ్ళు ఏడ్చి, పక్కనున్న వాళ్లని కూడా ఏడిపిస్తారు...''

''నీక్కూడా అలా ఎవరైనా చెబితే ఏడవ కుండా ఉండగలవా?'' కుముద ఉడుక్కుంది.





''నేనసలు ఇంతవరకూ జాతకాలు చే ుచు కోలేదు. నాకిష్టం లేదు కూడా'' కాస్త ీ య ప్‌గా అంది సుమన.

''ఎందుకూ? జ్యోతిష్యాన్ని నమ్మ ?'' కుముద ఆసక్తిగా అడిగింది.

''చాలా బాగా నమ్ముతాను. జ్యోతిష స్త్రా నికి ఒక గొప్ప ప్రయోజనం వుంది తె పా? మనిషి శాస్త్రీయంగా ఎంత ఎదిగినా, భ ్యత్తు గురించి తెలుసుకోడానికి ఉపయోగ డేది జ్యోతిష్యం ఒక్కటే. కాకపోతే ఈ ఆస్ట్రా జర్స్ అంతా కలిసి, అన్నిటిలాగే దీన్ని వ్యాపార ్మకం చేసేసారు...'' కోపంగా అంది సుమన.

కుముద ఏదో ఆలోచిస్తున్నట్టుగా మౌ ంగా కూర్చుంది.

మళ్లీ సుమన అందుకుంది. ''ఇలా లిసీ తెలియకుండా చెప్పే జాతక ఫలితాల వల్ల వితా లకి జీవితాలే తలక్రిందులై పోతాయి తె పా? దీనికి పర్‌ఫెక్ట్ ఎగ్జాంపుల్ మా కజిన్. నూ నీలాగే తిన్నదరక్క ఓ ఆస్ట్రాలజర్ దగ్గరకె ంది. ఆ మహానుభావుడు దీనికి ''నీ భర్త సంవ రం తిరిగేలోపు మరణిస్తాడు'' అని చెప్పాడ ను. అలాంటివార్తని ఏ భార్య అయినా ఎలా జీ ంచు కోగలదు? అది బెంగపెట్టుకుని .. కృంగిక శించి పోయింది...'' సుమన కళ్లల్లో సన్నగా క ళ్ళు.

''తర్వాత ఏమైంది?'' కుముద తినడ ఆపి మరీ అడిగింది.

''ఏమవుతుందిః? ఆరు నెలలు తిరక ండా మా కజినే పోయింది...'' బాధగా చె ్పలేక చెప్పింది సుమన.

''ఎంత ట్రాజెడీ..మరి అతను?'' కు ముద చలించిపోయింది.

''అతను నిక్షేపంలా ఉన్నాడు''

''మైగాడ్...'' అరిచింది కుముద.

''హాయిగా సాగుతున్న వాళ్ల సంసారం న్నా భిన్నమైంది. పిల్లలు తల్లిలేని వాళ్లయ ్యరు. నువ్వు పదిరోజులకన్నా నీ బాధేమిటో చె ప్పవు. అది నీలా చెప్పి ఏడవలేదు. ఈ విషయం కూడా తనుపోయాక తన డైరీ చూస్తే తెలిసింది. ఎంత అగ్నిగుండం లాంటి బాధని కడుపులో దాచుకుని...ఆ కొద్దిరోజులూ ఎంత నరకమనుభవించిందో తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. ఆ ఆస్ట్రాలజర్ ఎవరో తెలీదు. తెలిస్తే వాణ్ణి షూట్ చేసిపారెయ్యాలన్నంత కోపం వస్తుంది నాకు...'' ఆవేశంగా అంది సుమన.

''జ్యోతిష్కుల్లో కూడా ఇలా వుంటారని నాకు తెలీదు...'' అమాయకంగా అంది కుముద.

''అదేమరి...నీలాంటి అమాయకులతో చేసే వ్యాపారం అయిపోయింది జ్యోతిషం ఇప్పుడు. ఇలాంటివాళ్ళే జ్యోతిషశాస్త్రానికున్న విలువను, నమ్మకాన్ని దిగజార్చి పారేసారు. అసలు నిజమైన ఆస్ట్రాలజర్ ఎవరూ ఇలాంటి అప్రియమైన మాటల్ని చెప్పరు. చెప్పకూడదు. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడు, భవిష్యత్తు గురించి భయపడుతున్నప్పుడు ఆ వ్యక్తి భయాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడం జ్యోతిష్కుని ప్రథమకర్తవ్యం. జ్యోతిషం మనల్ని ప్రోత్సహించేదిగా, జాగ్రత్తలు చెప్పేదిగా ఉండాలే తప్ప నిరుత్సాహ పరిచేదిగా ఉండకూడదు. ముఖ్యంగా ఆయుర్దాయ విషయం ముందే చెప్పకూడదు. జాగ్రత్తలు మాత్రం చెప్పాలి. 'ఒక సంవత్సరంలో నువ్వు పోతావు' అంటే, వాడు ఆర్నెళ్ళలోనే ఛస్తాడు బెంగతో. 'నీ జాతకం ఏమీ బాగాలేదు. నువ్వేమీ చెయ్యలేవు. నీకేమీ కలసి రాదు.' అని చెబితే, నిజంగానే ఏమీ చెయ్యలేని నిరుత్సాహం అతన్ని ఆవరిస్తుంది.

''అంటే అసలు ఈ జాతకాలు చెప్పించుకోవడమే అనవసరమంటావా...'' మధ్యలో అడ్డొస్తు అంది కుముద.

''అనవసరమనను. కానీ, జ్యోతిషశాస్త్రాన్ని పవిత్రంగా భావించి, వ్యాపారదృష్టితో చూడని సరైన జ్యోతిష్కుడి దగ్గరకెళ్లాలి ఎవరైనా సరే! అలాంటి నిజమైన జ్యోతిష్కులు ఎక్కడో అరుదుగా ఉంటారు. ఈ రోజుల్లో ఇది కూడా ఓ పెద్ద బిజినెస్ అయిపోయింది. మనుషుల బలహీనతలతో చేసే వ్యాపారం ఇది. ఒక్కో ఆస్ట్రాలజర్, ఒక్కో రేటు పెట్టుకుని రెండు చేతులా సంపాదిస్తున్నాడు. సంపాదించుకోవడం వరకూ ఫర్వాలేదు. కానీ, ఎప్పుడైతే ఒక జ్యోతిష్కుడు సరైన జాతకాన్ని చెప్పకుండా, పైగా ఇలా తప్పుడు వార్తలను చెప్పి, ఓక వ్యక్తి మనోవేదనకి కారణమవుతాడో, అప్పుడా పాపఫలం ఖచ్చితంగా అతను అనుభవించి తీరతాడు. ఒకరకంగా చెప్పాలంటే ఆస్ట్రాలజర్స్ ఒళ్ళు దగ్గరపెట్టుకుని, సరైన ఫలితాన్ని చెప్పాలి. జ్యోతిషం చెప్పడమంటే ఆషామాషీ కాదు. అదొక పుణ్యకార్యం. ఒక బాధ్యత. దీన్ని విస్మరిస్తే...ఆ దోషం అతన్ని తప్పక చుట్టుకుంటుంది. నిజమైన జ్యోతిష్కుడికి పరిపూర్ణమైన శాస్త్రపరిజ్ఞానం ఉంటుంది. వాక్సుద్ధి ఉంటుంది. దైవజ్ఞ లక్షణముంటుంది. నీకో విషయం తెలుసా? సహదేవుడు తమపై యుద్ధం చేయడానికి తన శత్రువైన దుర్యోధనుడికీ, అలాగే రావణుడు తనపై యుద్ధం చేయడానికి రాముడికి, మంచి ముహూర్తాలు పెట్టారట. అంటే ఏవిటీ అర్థం? అసలైన జ్యోతిష్కుడు తన శత్రువుని కూడా శత్రుభావనతో చూడకుండా, శాస్త్రీయమైన సలహా ఇచ్చే నిజాయితీపరుడై ఉండాలని దీని అర్థం..'' సుదీర్ఘోపన్యాసం ఇచ్చింది సుమన!

''ఏవిటో ఆస్ట్రాలజీ గురించి, ఆస్ట్రాలజర్ గురించి తెగ ఉపన్యాసాలు దంచేస్తున్నావు? ఇదంతా ఎప్పుడు తెలుసుకున్నావేవిటీ?'' ఆమె అవగాహనకి ముచ్చటపడ్తూ అడిగింది కుముద.

''ఒకరిద్దరు ఆస్ట్రాలజర్స్‌తో పరిచయం వుందిలే. వాళ్ళతో మాట్లాడుతుంటే తెలిసాయి. లెట్ ఇట్ బి- రేపటినుండీ మళ్లీ దిగులుగా ముఖం వేలాడేసుకుని కనిపించావంటే తంతాను. వాళ్ళేదో చూసీచూడకుండా చెబుతారు. నీలాంటి వాళ్ళు వెర్రిముఖాలేసుకుని వింటారు...ఆ పైన ఏడుస్తూ కూర్చుంటారు...''

''సుమా! నువ్వే లేకపోతే నేనేమైపోయేదాన్ని. నేను కూడా మీ కజిన్‌లా...'' ఆపై ఆలోచించడానికి వణికిపోయింది కుముద.

''చాల్లే ఆపు! నీలాంటి వాళ్ళే ఇలా తీరికూర్చుని లేనిపోని సమస్యల్ని నెత్తికెత్తుకుంటారు...'' కుముదని మందలిస్తూ అంది.

''ఆగు...బిల్ నేను పే చేస్తాను...'' సుమనని వారిస్తూ అంది కుముద.

సుమన తనే బిల్ పే చేసి, లేస్తూ అంది...''నీ బ్రెయిన్ కంప్లీట్‌గా వాష్ అయి, తిరిగినువ్వు సంతోషంగా ఉన్నందుకు నేనిస్తున్న పార్టీ ఇది. పద వెళ్దాం. ఇంకెప్పుడూ ఇలాంటి వాళ్ళ దగ్గరకెళ్ళి బుర్రపాడుచేసుకోకు. నువ్వొక్కదానివే కాదు. నీలాంటి అమాయకులు ఇంకా చాలామంది ఉంటారు. నీతోబాటు వాళ్ళందరికీ కూడా ఇదే నా హెచ్చరిక...!''

★